## :: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (01.01.2021)

### (రాగం : ద్విజావంతి - గానం : శ్రీకృష్ణ - గాయత్రి)

**01.** పల్లవి :

రామచంద్రుడితడు రఘువీరుడు ।
కామిత ఫలము లియ్యగలిగె నిందరికి ॥ ॥ రామ ॥

**02.** చరణం :

గౌతము భార్యపాలిటి కామధేను వితడు ।
ఘాతల కౌశికుపాలి కల్పవృక్షము ।
సీతాదేవి పాలిటి చింతామణి ఇతడు ।
ఈతడు దాసులపాలి ఇహపర దైవము ॥ ॥ రామ ॥

**03.** చరణం :

పరగ సుగ్రీవు పాలి పరమ బంధుడితడు ।
సరి హనుమంతు పాలి సామ్రాజ్యము ।
నిరతి విభీషణుని పాలి నిధానము ఈతడు ।
గరిమ జనకు పాలి ఘనపారిజాతము ॥ ॥ రామ ॥

**04.** చరణం :

తలప శబరి పాలి తత్త్వపు రహస్యము ।
అలరి గుహుని పాలి ఆదిమూలము ।
కలడన్న వారి పాలి కన్నులెదుటి మూరితి ।
వెలయ శ్రీ వేంకటాద్రి విభుడీతడు ॥ ॥ రామ ॥

- - -